# చంద్రన్నకు మహిళలు అండగా నిలవాలి



విజయనగరం : మహిళాభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని, చంద్రన్నకు మహిళలు అండగా నిలవాలని మాన్సాస్ డైరెక్టర్, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు అన్నారు. మంగళవారం స్థానిక 15, 16 వార్డుల్లో పెంచిన ఫించన్లు, పసుపు, కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో దేశానికే తలామనికంగా నిలిచిందని కితాబి చ్చారు. ప్రతీ మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ తీసుకున్న సాహసో పేతమైన నిర్ణయం సర్వత్రా ప్రశం సలు అందుకుంటుందని, పసుపు, కుంకుమ కార్య క్రమానికి వస్తున్న ఆదరణే ఇందుకు ఉదా హరణ అన్నారు. అలాగే 200 రూపాయలు ఉన్న ఫించన్‌ను మొదట వెయ్యి రూపా యలకు పెంచిన ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు మళ్లీ దానిని రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకుని వృద్ధులకు పెద్ద కొడుకుగా కీర్తించబడుతున్నా రన్నారు. చంద్ర బాబునాయుడు నాయకత్వానికి ప్రజ లంతా మద్దతు పలకాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తెలుగు దేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించక పోయినా సీఎం చంద్రబాబు అహర్నిషలు కృషిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ టిడిపికి పట్టం కట్టి, చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయడం ఖాయమన్నారు. 12 రకాల ఫించన్లు రెట్టింపు చేయడం, డ్వాక్రా మహిళలకు 10వేల చొప్పున చెక్కుల పంపిణీ దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్య మయ్యిందన్నారు. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావడం ప్రజల అదృష్టమన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లో ఆనందం కలిగిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఈరోజు తెలుగు ప్రజలు ఆనందంగా పండగ చేసుకుంటున్నారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ పసుపు, కుంకుమ క్రింద ఇస్తున్న డబ్బులు రుణంగా అందజేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నా రన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబును మరోసారి ఆదరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, 16వ వార్డు కౌన్సిలర్ రౌతు పద్మ, పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, మన్యాల కృష్ణ, రౌతు నర్సింహమూర్తి, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, మద్దాల ముత్యాలరావు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుండి
# ప్రజాసాధికారత సర్వే టోకెన్ల జారీ
### మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్



విజయనగరం : ప్రజా సాధికారత సర్వేకు సంబంధించి ఈనెల 7వ తేదీ నుండి పాత పురపాలక కార్యాలయం వద్ద టోకెన్లు జారీచేస్తామని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పురపాలక కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, ఒకరోజుకు 100 టోకెన్లు చొప్పున వారం రోజులకు సంబంధించిన టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు. టోకెన్లవారీగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. టోకెన్ల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి ప్రత్యేక రిజిస్ట్రర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాసాదికారత సర్వే నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎన్నికల కోడ్‌తో సాధికారత సర్వేకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రజలందరూ సహకరించాలన్నారు. ప్రజాసాదికారత సర్వే సర్వర్‌తో లింక్ అయి ఉంటుందని, సర్వర్ స్లో అయినప్పుడు సర్వే నెమ్మదిగా జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆందోళన చెంద కుండా రోజుకు 100 మంది చొప్పున సర్వే చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పథకాల పనితీరును పరిశీలించిన కేంద్ర బృందం



సబ్బవరం : మండలంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును కేంద్ర ప్రభుత్వానికి చెందిన అధికారి ఎం.కె.జగదీశ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో మంగళ వారం జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో వారు నేరుగా మాట్లాడి నివేదికలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ, మంచి నీటి సరఫరాశాఖ, స్వచ్ఛ భారత్, గ్రామాల రోడ్లు, మురికినీరు సంబంధిత శాఖలు, పశు సంవర్ధకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అంగ న్వాడీ మరియు మండల ప్రాదేశికి సభ్యులు పదవి చేపట్టిన సంవత్సరం తదితర అంశాలపై సమగ్ర ్మైన సమాచారాన్ని అడిగి తెలిసికున్నారు. మండలంలోని శుద్ధి చేసిన మంచినీరు సరఫరా చేస్తున్నారా లేదా అని అడుగగా దానికి సంబం ధించిన పనులు జరుగుతున్నాయని సంబంధిత శాఖ వారు బదులు ఇచ్చారు.

స్థానిక ఎంపీడీవో రమేష్ నాయుడు తన తోటి అధికారులకు వివరిస్తూ వీరు రోజు చేపడుతున్న కార్యక్రమా లను వివరణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, మండల పరిషత్ సూపరిం టెండెంట్ బాబూ రావు, జెడ్పీటీసీ గేదెల సత్యనారాయణ, పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి
### కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ రమేష్

కంచరపాలెం : విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలని కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు కప్పరాడ కే .కోలని వద్ద నున్న జివిఎంసి ప్రాధమిక పాఠశాలలో మంగళవారం ఉదయం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులకు కొన్ని సూచనలు చేశారు.

ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని గుర్తు చేశారు . అదేవిదంగా ఫొన్ మాట్లడుతూ వాహనం నడపరాదని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపి తమ తనిఖీల్లో పట్టుబడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు .

ద్విచక్ర వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించాలని, కార్లు ఇతర భారీ వాహనాలు నడిపే వారు తప్పక సిట్ బెల్ట్ పెట్టుకోవాలని వివరించారు . రహదారిపై రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహన దారులు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీస్ లకు సహకరించాలని ఈసందర్బంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి



అరకులోయ : మన్యంలో గల 2017 బ్యాచ్ మరియు 2015 బ్యాచ్ కి సంబందించిన వైద్యా ఆరోగ్యశాఖలో పని చేస్తూన్న ఎ.ఎన్.ఎమ్,హెల్త్ అసిస్టెంట్స్, ఫార్మ్ సిస్ట్స,స్టాఫ్ నర్స్ లు సుమారు 200 వందల మంది కాంట్రాక్ట్ సిబ్బందిని వైద్యా శాఖ వారు తొలగించి ఉన్నారు వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజయవాడలో వైద్యా ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి డైరక్టర్ ఆఫ్ హెల్త్ అధికారికి ఎమ్.ఎల్.సి బాలసుబ్రమణ్యం ఆరోగ్య సిబ్బంది బాలయ్యదొర పంపురి శంకర్ తదితర ఉద్యోగులు విజయవాలో మంగళవారం వినతి పత్రం ఇచారు.

# శ్రీనివాసునికి పంచామృతాభిషేకాలు

విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని వేదమంత్రాల నడుమ అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీనివాసునికి అభిషేకము, అర్చన తదితర పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## 7, 8 తేదీల్లో
# అడవిరాజులబాబు పండుగ

గొలుగొండ : ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఎర్రవరం వద్ద గల రాజులబాబు ఆలయంలో ఈ నెల 7, 8 తేదీల్లో పండుగ జరగనుంది. ఇందుకు సంబంధించి చీడిగుమ్మల, ఎర్రవరం గ్రామాల్లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. చుట్టుపక్కల మండలాల్లో కూడా ఎంతో పేరు ఉన్న ఈ పండుగకు వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. వచ్చే గురువారం ఎర్రవరం గ్రామంలో భారీ ఎత్తున తీర్థం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే శుక్రవారం ఉదయం చీడిగుమ్మల గ్రామం నుండి భక్తులు భారీ ఊరేగింపుతో ఎర్రవరం వద్ద గల రాజులబాబు గుడికి చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం అదే రోజు రాత్రి చీడిగుమ్మల గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చేపడుతున్నారు.

## సిసిడిపిలో శతశాతం రాయితీపై 29 యూనిట్లు

కొయ్యూరు : మండలంలో పది పంచాయతీల పరిధిలో 29 మంది లబ్ధిదారులకు సిసిడిపి పథకంలో శతశాతం రాయితీపై 29 యూనిట్లు మంజూరైనట్లు ఎంపిడిఒ రహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇందులో భాగంగా మూలపేట పంచాయతీలో 12, బూదరాళ్ల, గదబపాలెం, రేవళ్లు, మాకవరం, వెలగలపాలెం ఒక్కొక్క యూనిట్ డౌనూరు, నల్లగొండ పంచాయతీల్లో రెండేసి వంతున కొమ్మిక, అంతాడ పంచాయతీలకు మూడు యూనిట్లు వంతున మంజూరైనట్లుగా వివరించారు. వీటిలో 19 గొర్రెల యూనిట్లు, నాలుగు గేదెలు, మూడు కిరాణా, పేపర్‌ప్లేట్, ఆటో, మినీ ఫ్లోర్‌మిల్లు ఒక్కొక్కటి వంతున మంజూరయ్యాయని చెప్పారు.

# డ్వాక్రా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 21వ వార్డు ఎగువపేటకు చెందిన 18 డ్వాక్రా సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి 10,000/-లు చొప్పున 20 లక్షల రూపాయలు భీమునిపట్నం తెలుగుదేశం పార్టీ డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు చేతులమీదుగా సంఘ సభ్యులకు అందజేసారు. ఈ సంధర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ 17 వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ లో కూడా ఒక పక్క రాష్ట్ర అభివృద్ధి మరొక పక్క సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరించిందని, ఇటువంటి పథకాలు పెట్టడం ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అంతేకాకుండా పదిరెట్లు పెంచిన పింఛన్లు, రాష్ట్రంలో ఉన్న 96 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి 10,000/-లు చొప్పున నగదు మరియు స్మార్ట్ ఫోన్ ఆడపడుచులకు పసుపు - కుంకుమ లు కింద ఇస్తున్నట్లు మన ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఆడపడుచుల ఆనందానికి అవధుల్లేకుండా పోయిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంధుకోవాలని ఇంకా ఎవరయినా పెట్టక పోతే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ సి.ఓ.రమణ, 21వ వార్డు రిసోర్స్ పర్సన్ మట్టా. దేవి, 18వ వార్డు రిసోర్స్ పర్సన్ మేరుగు వెంకట లక్ష్మి, 22వ వార్డు రిసోర్స్ పర్సన్ గుర్రాల తులసితో పాటు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సంక్షేమానికి పెద్దపీట

కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయ-వ్యయాలు, ఆస్తులు, అప్పులు సరిగా పంపిణీ చేయలేదన్నారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు యనమల తెలిపారు. 2019-20 బడ్జెట్ అంచనా రూ.2,26,117.53కోట్లు కాగా, గతేడాది కన్నా ఇది 18.38శాతం పెరుగుదల. రెవెన్యూ వ్యయం రూ.1,80,369.33కోట్లు(20.03శాతం పెంపు కాగా, మూలధన వ్యయం రూ.29,596.33కోట్లు, రెవెన్యూ మిగులు రూ.2099.47కోట్లుగా అంచనా వేయగా, ఆర్థికలోటు 32,390.68కోట్లుగా అంచనా వేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2019-20

*జల వనరుల శాఖకు రూ.16,852.27కోట్లు , పరిశ్రమలు, వాణిజ్యం రూ.4,114.92 కోట్లు*
*ఐటీ, కమ్యూనికేషన్స్‌కు రూ.1006.81 కోట్లు , కార్మిక ఉపాధి కల్పనకు రూ.1,225.75కోట్లు*
*న్యాయశాఖకు రూ.918.కోట్లు, శాసనసభ వ్యవహారాల శాఖకు రూ.149.90 కోట్లు*
*పురపాలక పట్టణాభివృద్ధికి శాఖకు రూ.7,979.34కోట్లు*
*మైనార్టీ సంక్షేమానికి రూ.1,308.73కోట్లు , ప్రభుత్వ రంగ సంస్థలకు రూ.2.56కోట్లు*
*ప్రణాళిక విభాగానికి రూ.1,403.17కోట్లు*
*పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.35,182.61కోట్లు*
*రెవెన్యూ శాఖకు రూ.5,546.94కోట్లు , ఆర్టీజీఎస్‌కు రూ.172.12కోట్లు*
*దివ్యాంగుల సంక్షేమానికి రూ.70కోట్లు , కాపుల సంక్షేమానికి రూ.1000కోట్లు*
*సౌకర్యాలకు ఎస్సీ కాంపోనెంట్ నుంచి రూ.600.56కోట్లు*
*308 కాపు భవనాల నిర్మాణానికి రూ.123కోట్లు , వైశ్యుల సంక్షేమానికి రూ.50కోట్లు*
*రోడ్లు, భవనాలు, రవాణాశాఖకు రూ.5,382.83కోట్లు*
*మహిళ, శిశు, దివ్యాంగులు, వృద్ధులకు రూ.3,408.66కోట్లు*
*సర్వీసులు, క్రీడలకు రూ.1,982.74కోట్లు , మైనార్టీలకు దుల్హన్ పథకం కింద రూ.100 కోట్లు*
*చంద్రన్న పెళ్లికానుక కింద ఎస్సీలకు రూ.128కోట్లు*
*8,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి రూ.156కోట్లు*
*చేనేతలకు రూ.225కోట్లు , అన్న క్యాంటీన్లకు రూ.300కోట్లు*
*డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.1,100 కోట్లు*
*ముఖ్యమంత్రి యువనేస్తం రూ.1200కోట్లు ,వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం రూ.10,401కోట్లు , ఎన్టీఆర్ విదేశీ విద్య పథకానికి రూ.100కోట్లు*
*పింఛన్ల కింద విభిన్న ప్రతిభావంతులకు రూ.2,133కోట్లు*
*ఉపాధి హామీ పథకానికి రూ.1000కోట్లు , రాజధానిలో భూసమీకరణకు రూ.226కోట్లు*
*రాష్ట్రంలో రైల్వేలైన్ల నిర్మాణానికి రూ.150కోట్లు*

## వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ మా ఘనతే

శాసనసభలో చేపట్టిన లఘుచర్చలో సీఎం మాట్లాడారు. దేశంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టిన ఘనత తెదేపా ప్రభుత్వానిదని చెప్పారు. వ్యవసాయానికి కేటాయింపులే కాకుండా అభివృద్ధి కూడా చేయగలిగామన్నారు. వ్యవసాయంలో రాష్ట్ర వృద్ధి 11 శాతం ఉండగా.. దేశంలో 2.4శాతం ఉందని చెప్పారు. రైతుల ఆదాయం పెరిగేలా చేశామని.. సూక్ష్మసేద్యంలో దేశంలోని తొలి 10 జిల్లాల్లో ఆరు ఏపీలోనే ఉన్నాయన్నారు. కర్నూలులో సీడ్ పార్కును తీసుకొస్తున్నామని, దీని ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతాయన్నారు.

**అన్నదాతా సుఖీభవ తీసుకొస్తున్నాం..**

వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధి సాధించామని.. త్వరలో అన్నదాతా సుఖీభవ పథకాన్ని కూడా తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ఉద్యాన రంగంలో తక్కువ ఖర్చుతో ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూరుతోందన్నారు. ఈ రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని.. దక్షిణాదిలో పండే పండ్లు, కూరగాయల్లో ఎక్కువ శాతం ఏపీ నుంచే ఉంటున్నాయని చంద్రబాబు వివరించారు.

## మెరిట్ ప్రకారమే పదోన్నతులు

కులం ఇక్కడ ఎక్కడా లేదని, నిజాయితీగా పనిచేస్తున్నానని, డీజీగా ఉన్నప్పటి నుంచి అందరికీ తెలుసునని ఏపీ డీజీపీ ఠాకూర్ అన్నారు. మంగళవారం తిరుపతిలో ఆరు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, చత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికల భద్రత విషయంపై చర్చలు జరిపినట్లుగా సమాచారం. మావోయిస్టుల కదలికలు, పోలీస్ సిబ్బంది తరలింపుపై చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంగా ఏపీ డీజీపీ మాట్లాడుతూ పోలీసులకు కులం లేదని, తమది ఖాకీ కులం అని అన్నారు. డ్యూటీలో చేరిన రోజే కులాన్ని పక్కన పెడుతామని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు నిర్దేశం ప్రకారమే ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమోషన్లపై జ్యుడీషియల్ స్క్రూటినీ ఉంటుందని, ఈసీ నుంచి రాత పూర్వకంగా వస్తే రిప్లై ఇస్తామని డీజీపీ స్పష్టం చేశారు.

**జగన్ ఆరోపణలు అవాస్తవం.. హోంశాఖ మంత్రి చినరాజప్ప**

ఏపీ డీజీపీపై జగన్ ఆరోపణలు చేయడం సరికాదని.. ఆయన సమర్థంగా పనిచేస్తున్నారని హోంశాఖ మంత్రి చినరాజప్ప అన్నారు. కోర్టు తీర్పు ప్రకారమే కొందరికి పదోన్నతులు ఇచ్చామని చినరాజప్ప వెల్లడించారు. ఒకే సామాజిక వర్గానికి పదోన్నతులు ఇస్తున్నారనేది అవాస్తవమని పేర్కొన్నారు. జగన్‌పై కేసులు మాఫీ చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు పెడతామని.. పదోన్నతులు, పోస్టింగ్ వివరాలపై తమ ప్రభుత్వం చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## మెరిట్ ప్రకారమే పదోన్నతులు

విమర్శించారు. రైతులకు రెండు విడతల్లో చెల్లించాల్సిన రుణమాఫీ రూ. 8300 కోట్ల ప్రస్తావనే బడ్జెట్‌లో లేదన్నారు.

మూలనిధికి కేటాయింపులు లేవు..

బీసీ సబ్ ప్లాన్ కోసం రూ. 50 వేల కోట్లు అన్నారు. గడిచిన నాలుగు బడ్జెట్ సంవత్సరాల్లో ఖర్చు చేసింది రూ.16 వేల కోట్లు మాత్రమే . ప్రతీ కులానికి కార్పొరేషన్ అని సీఎం ప్రకటించారు . అయితే ఆయా కార్పోరేషన్ల మూలనిధికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. నిరుద్యోగభృతి కోసం గత బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించి రూ. 116 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సారి భృతి రెట్టింపు చేస్తామంటూ కేవలం రూ.1200 కోట్లే ఎలా కేటాయిస్తారు అని పార్థసారథి ప్రశ్నించారు. ఇది పూర్తిగా మోసపూరిత బడ్జెట్ అని దుయ్యబట్టారు. కాగా మంగళవారం ఉదయం 11:45 గంటలకు ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు శాసనసభలో, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎన్నికల వేళ సంప్రదాయబద్ధంగా ఓటాన్ అకౌంట్ (మధ్యంతర) బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాల్సిన ప్రభుత్వం.. రాజ్యాంగానికి విరుద్ధంగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీ ముందు ఉంచిందని విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే.

## ఏపీ, తెలంగాణలకు ఎన్టీపీసీ పవర్ కట్ ?

మేరకు విద్యుత్ సరఫరా నియంత్రణ నోటీసులను ఎన్టీపీసీ ఆయా రాష్ట్రాలకు జారీ చేసింది. గత రెండు నెలల పైబడి బకాయిలు చెల్లించకపోవటం వల్లే వీటిని జారీ చేసినట్లు ఎన్టీపీసీ తెలిపింది.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి రూ.7,859కోట్ల బకాయిలు పెండింగ్‌లు ఉన్నాయని ఎన్టీపీసీ వెల్లడించింది. ఇందులో అగ్ర భాగం రూ. 4,890 కోట్లు బకాయిలు కేవలం ఈ మూడు రాష్ట్రాల నుంచే రావాల్సి ఉందని కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు తెలిపారు. ఈ జాబితాలో ఉత్తర్రపదేశ్ తర్వాతి స్థానంలో ఉందన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ పోర్టల్‌లో పేర్కొన్న సమాచారం మేరకు.. ఎన్టీపీసీకే కాకుండా ఇతర విద్యుత్ సరఫరా కంపెనీలకు ఉత్తర్రపదేశ్ రూ. 6,127 కోట్లు బకాయి పడింది. రాజస్థాన్ రూ.2404 కోట్లు, పంజాబ్ రూ.1,041 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది.

## అన్నా హజారే ఆరోగ్యం విషమం...

ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకుంది. ఐదు కిలోలు బరువు తగ్గడంతో ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. 'అన్నాజీ ఇంతవరకూ 5.5 కిలోల బరువు కోల్పోయారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉంది. ఈ విషయం ఆయనకు తెలిపాం. షుగర్ లెవల్ తగ్గిపోయింది. సాధ్యమైనంత త్వరగా నిరాహార దీక్ష విరమించాలని కోరాం' అని డాక్టర్ ధనంజయ్ పోతె తెలిపారు. సెలైన్ లేదా ఓఆర్ఎస్ తీసుకోవాలని తాము సూచించినప్పటికీ ఆయన నిరాకరిస్తున్నారని, ఇదేవిధంగా నిరాహార దీక్ష సాగిస్తే మూత్రపిండాలు, మెదడు దెబ్బతినే ప్రమాదం ఎంతైనా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్నాజీ డిమాండ్లు నెరవేరకుంటే గ్రామమంతా ఆత్మాహుతి చేసుకుంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనను దీక్ష విరమించేలా చేయాలని, ఇందుకు తమ గ్రామస్థులంతా సిద్ధమని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ శాఖ సహాయ మంత్రి సుభాష్ భమ్రె, రాష్ట్ర ప్రభుత్వం తరపున గిరీష్ మహాజన్‌లు అన్నా హజారేను కలిసి నిరాహార దీక్ష విరమింపజేసే ప్రయత్నాలు చేశారు. అయితే ప్రభుత్వ ప్రతిపాదనల్లో ఎలాంటి బలమైన నిర్ణయాలు లేవని, ప్రజలను తప్పుదారి పట్టేంచేలా ఉన్నాయని, తమ దీక్ష కొనసాగుతుందని హజారే తెగేసి చెప్పారు.

